1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

మంగళవారం సెప్టెంబర్ 24 , 2024 www.navatelangana.com

పెండింగ్ డీఏ , పీఆర్సీలను వెంటనే ప్రకటించాలి

- టీఎస్‌యూటీఎఫ్



నవతెలంగాణ-దేవరకొండ

పెండింగ్లో ఉన్న నాలుగు డీఏ, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో పలు ఉన్నత పాఠశాలలో , గురుకుల పాఠశాలల్లో మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకురి సతీష్, జి. చిన్న ముత్యాలు, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు ,జిల్లా కార్యదర్శి తావుర్యా, గోవర్ధన్ రావు, శ్రీను , పొట్ట రాములు ఇద్దయ్య, గంటేల వెంకట్, రవీందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు నోట్‌బుక్స్, పెన్నులు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు ధీరావత్ హన్యానాయక్ రమాబాయి దంపతులు సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ అమిత్‌నారాయణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సబ్ కలెక్టర్‌కు నోట్‌పుస్తకాలు, పెన్నులు అందజేసి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



నవతెలంగాణ- క్లాక్ టవర్

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ కార్మిక సంఘాలు ప్రజాసంఘాల పిలుపుమేరకు నల్గొండ పట్టణంలో సుభాష్ విగ్రహం దగ్గర నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసి లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు.. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ దేశంలో బజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని విమర్శించారు.. కార్మికులు పోరాడి సాధించుకున్న కనీస వేతనాల చట్టం, పనిగంటల చట్టం, బోనస్ చట్టం, ప్రమాదాల కు నష్టపరిహారం చట్టం తదితర 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా పార్లమెంటులో ఆమోదించిందని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తుందన్నారు. లేబర్ కోడ్‌ల వల్ల వేతనాల పెంపు కోసం బేరసారాలాడే హక్కు కార్మిక వర్గం కోల్పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఎఫ్‌సీఐ హమాలి యూనియన్ అధ్యక్షులు పల్లె నగేష్, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శంకర్, ఎఫ్‌సీఐ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాంద్ర శ్రీనివాస్, తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటిటివ్ యూనియన్ నల్గొండ బ్రాంచ్ కార్యదర్శి రావుల రవికుమార్, ఉపాధ్యక్షుడు చెనగోని మహేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మన్నె శంకర్ వివిధ సంఘాల నాయకులు యాదగిరి రెడ్డి,నర్సింహ, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేశ్ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్త చట్టాల ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మికుల సంఘాలు ఏర్పాటు చేసుకుంటారని అలా కాకుండా కొత్త చట్టం తీసుకొచ్చి కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. కార్మికులకు నష్టం కలిగే నాలుగు కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మంద రాజు, గోవర్ధన్ రెడ్డి,సోములు, క్రాంతి, సతీష్, గౌస్, అజీమ్, వెంకన్న, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ : నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య , ఆశా వర్కర్స్ యూనియన్, ఐకేపీ వీఓఏల యూనియన్ నాయకులు చంద్రకళ, గంట మంజుల, లెంకలపల్లి పాపా చారి,మాధగోని యమున, లలిత, పల్లె మహేష్, జాజాల అనిత, ఆయిల్ కలమ్మ, రోజా, వెంకటమ్మ, విజయమ్మ మంజుల, మైల నీలకంఠం, యాదయ్య, గడగూటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : తిప్పర్తి మండల కేంద్రంలోని



మార్కెట్ యార్డ్ ముందు కార్మిక వ్యతిరేక చట్టాల నాలుగు లేబర్ కోడ్ల ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్, , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరు వెంకటరమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, సీఐటీయూ నాయకులు మంత్రాల మంగమ్మ, ఆకటి లింగయ్య, భీంరెడ్డి సీతారాం రెడ్డి, సైదులు, పోకల శశిధర్, దొంగరి వెంకన్న, ఎండి. లతీఫ్ రవి, తదితరులు పాల్గొన్నారు..

దేవరకొండ :కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో



సోమవారం పట్టణకేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మిక వర్గ హక్కులను విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బిజిలి లింగయ్య ,ఎండి షేక్ ఏ క్బాల్ వలి. మాతంగి వెంకటయ్య ,పొట్ట బుచ్చయ్య ,ఎర్ర వెంకటయ్య ,అంకురి నరసింహపాల్గొన్నారు.

చండూరు : మున్సిపల్ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్ ల ప్రతులను దహనం చేసి నల్ల బ్యాడ్జిలతో



నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్, జిల్లా నాయకులు మోగుదాల వెంకటేశం, సీనియర్ నాయకులుచిట్టిమల్ల లింగయ్య,చండూర్ మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కత్తుల సైదులు యూనియన్ ఉపాధ్యక్షులునల్లగంటి లింగస్వామి, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, పిట్టల చిన్న వెంకన్న, ఏ కాలవు అంజయ్య, బొమ్మర గొని సుమన్, బొమ్మరగొని అంజయ్య, బొమ్మర గోని గిరి, జే,కుమార్, పిట్టల అంజి,ధనయ,రమేష్,బి పంగి నాగరాజు, పెద్ద వెంకన్న, గండూరి వెంకన్న, బక్కమ్మ, చంద్రమ్మ కలమ్మ అలివేలు, ఎల్లమ్మ, రేణుక, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు అయ్యేలా వైద్యాధికారులు చూడాలి
- అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లోనూ విజయ డెయిరీ పాలను వాడాలి
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన జిల్లా అధికారులతో సమ్మిళిత సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాకేంద్ర ఆస్పత్రి, ఏరియాస్పత్రులు, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో సీజనల్ వ్యాధుల బారిన పడిన వారికి తక్షణమే చికిత్స అందించే ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని, అన్ని ఆస్పత్రుల్లో ఎలాంటి మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందిస్తున్న సేవలపై మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో విజయ డెయిరీ పాలనే వాడాలన్నారు. దోమల బారిన పడకుండా ఫాగింగ్ చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, రక్షిత మంచినీటిని ప్రజలకు అందించేలా మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే ఎక్కడైనా విద్యుత్ లైన్లు లూజుగా ఉన్నట్లయితే వాటిని సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రుణమాఫీలో భాగంగా ఇప్పటికీ రుణమాఫీ కాని వారికి మూడు రోజుల్లో కుటుంబ వివరాలను ఆన్లైన్లో అప్‌డేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రొటోకాల్ విషయంలో అధికారులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులన్నింటిని వారంలోపు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో మండల, గ్రామస్థాయిలో సైతం తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సోమవారం 58మంది ఫిర్యాదులను కలెక్టర్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా అధికారులు హాజరయ్యారు.

పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-మర్రిగూడ

సీపీఐ(ఎం) పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని తిరుగండ్లపల్లి,తమ్మడపల్లి గ్రామాలలో మండల కమిటీ సభ్యులు నీలకంఠ రాములు అధ్యక్షతన జరిగిన గ్రామ శాఖ ఆరవ మహాసభలో ఆయన మాట్లాడారు.పాలకులు ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని,రైతులు, కూలీల సమస్యలు పరిష్కారం కావడంలేదని తెలిపారు.ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కారం చేయడం లేదని పేర్కొన్నారు.శివన్నగూడెం లక్ష్మణమ్మాపురం ,రిజర్వాయర్లకు డిపిఆర్ ఆమోదించకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే డిపిఆర్ ను ఆమోదించి ప్రాజెక్టులను పనులను పూర్తి చేసి సాగు,తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ మద్యం,మత్తు పదార్థాలు ఏరులై పారుతున్నాయని జిల్లా వ్యాప్తంగా బెల్ట్ షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ ఇంకా అనేకమందికి రైతులకు కాలేదని షరతులు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు సీపీఐ(ఎం) జెండాను చెల్లం ముత్యాలు ఆవిష్కరించారు అదేవిధంగా నీలకంఠం సత్తెమ్మ స్తూపం వద్ద నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,కొట్టం యాదయ్య, మైల సత్తయ్య,చెల్లం ముత్యాలు,దామెర లక్ష్మి,గడగోటి వెంకటేష్,కాగు వెంకటయ్య, నీలకంఠం లక్ష్మమ్మ ,సిరసన వాళ్ళ ఎల్లయ్య, నీలకంఠం యాదయ్య పాల్గొన్నారు.

పోలీస్ శాఖను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 57 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి , వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి. సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సూచించారు.ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు అధికంగా వచ్చాయి.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

- 14 దరఖాస్తుల స్వీకరణ
- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్




నవతెలంగాణ-మిర్యాలగూడ

డివిజన్ కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కోరారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి 14 దరఖాస్తులను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ కేంద్రంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని తమ సమస్యలను వినతి పత్రాలు ద్వారా అందజేయాలని కోరారు .సమస్యలను గుర్తించి ఆయా శాఖల అధికారులకు అప్పజెప్పి తక్షణమే పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించి హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ గీతావాణి ,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

సంక్షిప్త వార్తలు

- **క్లాక్‌టవర్ :** నలగొండ మండల కేంద్రంలో అన్నపర్తి గ్రామంలో సోమవారం కామినేని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా: బాబాసాహెబ్ కూడగి ఆధ్వర్యంలో అన్నేపర్తి ఉన్నత పాఠశాల ,అంగన్వాడి సెంటర్లలో పోషణమాసం నిర్వహించారు. కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెచ్‌ఓడి డా.మారుతి శర్మ డాక్టర్ దేవ కుమారి, డాక్టర్ అశోక్ దేవ్ పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాళింగచార్య, డా.దేవ కుమారి, డా అశోక్ దేవ్, డా. మోహిత్, డా.కీర్తి రెడ్డి, డా యామిని,డా శ్రీనిజ, ఓం ప్రకాష్,హెల్త్ అసిస్టెంట్స్ గద్దం రమేష్, బద్దం నగేష్ ,తదితరులు పాల్గొన్నారు.
- **నిడమనూరు :** బాలికలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించినప్పుడు మంచి ఆరోగ్యం కలిగి ఉంటారని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సైదాబేగం విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో పోషన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా పోషకాహారం రక్త హీనత సీజనల్ వ్యాధులు పరిసరాల వ్యక్తి గత శుభ్రత లైంగిక వేధింపుల భ్రూణ హత్యలు పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల ఆరోగ్య మిత్ర మేరీ చల్ల సుమలత అంగన్ వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.
- **నాంపల్లి :** పోషణ మాసం పురస్కరించుకొని సోమవారం మండలంలోని ఆదర్శ పాఠశాల పెద్దాపురం లో కిశోర బాలికలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ బాలికలు పోషకాహారం కలిగిన ఆకుకూరలు, పండ్లు సి విటమిన్ కలిగిన, జామ, ఉసిరి ఎక్కువ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఎం ఎల్.హెచ్.పి కళ్యాణి , అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.
- **నార్కట్‌పల్లి :** మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్‌లో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ అల్వాల్ రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు యూనివర్సిటీ పరిధిలోని కళాశాల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.
- **చిట్యాల:** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యథావిధిగా కొనసాగించాలని కోరుతూ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ పిలుపుమేరకు ఈనెల 26న కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్యవైశ్య యువజన,మహిళ సంఘం నాయకులు విధిగా హాజరుకావాలని కోరారు.
- **శాలిగౌరారం:** మండలంలోని అడ్లూర్ గ్రామానికి చెందిన వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకటేష్ , రజిత ల కుమారుడు , కుమార్తె లు నిత్విక్, ఆద్య జన్మదిన వేడుకలు మండల కేంద్రం లోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు,రాష్ట్ర నాయకులు బొంత ఉప్పలయ్య,రూపని నర్సింహా,వరికుప్పల అశోక్ లు హాజరై కేక్ కట్ చేసి వెంకటేష్ కుమారుడు నిత్విక్, ఆద్యలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో ఆ సంఘం రాష్ట్ర నాయకులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు విద్యార్థుల్లో ఐక్యతను పెంపొందిస్తాయి



నవతెలంగాణ-దేవరకొండ

క్రీడలు విద్యార్థులలో ఐక్యతను పెంపొందిస్తాయని ఏటిడిఓ ఎం శ్రీనివాస్ అన్నారు. గిరిజన శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ గిరిజన బాలుర బాలికల వసతి గృహాలు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల బాలుర, బాలికల డివిజన్ స్థాయి క్రీడల పోటీలను సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ ,కోకో ,అవుట్ పుట్, లాంగ్ జంప్ ,డిస్కస్ త్రో ,టెన్నికాయిట్ ,చెస్ ,క్యారమ్స్ క్రీడల్లో సుమారు 250 మంది బాలబాలికలు పాల్గొనగా 250 మంది విద్యార్థులను జోనల్ లెవెల్ క్రీడలకు ఎంపిక చేశారు. ఈ క్రీడల్లో వసతి గృహాల అధికారులు ,హెడ్మాస్టర్లు ,పీఈటీలు, సిబ్బంది పాల్గొన్నారు.



గర్భిణులకు ఇబ్బందులు కలిగించొద్దు

- రియాస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

గర్భిణులకు ఇబ్బందులు కలిగించొద్దని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. సోమవారం స్థానిక ఏరియాస్పత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రి అంతా తిరిగి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు వద్దకెళ్లి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఓపి సెంటర్ వద్ద రోగులు క్యూ కట్టడంతో వారి వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సకాలంలో సమయపాలన పాటించి విధులు నిర్వర్తించాలని సూచించారు. దూర ప్రాంతాల నుండి రోగులు ఆస్పత్రికి వస్తున్నారని వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోవడం వల్ల పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమయపాలన పాటించాలని, మెరుగైనా వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

నీళ్ల కోసం కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని పెద్ద కాపర్తి చెరువు నుండి అలుగు ద్వారా వచ్చే నీళ్లను చిన్న కాపర్తి చెరువులోకి ఎలాంటి ఆటంకం లేకుండా రానివ్వాలని ఆ గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు చిన్న కాపర్తి గ్రామ సీపీఐ(ఎం), కాంగ్రెస్,బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు కొంతమంది గ్రామస్తులు సంతకాలు చేసిన వినతి పత్రాలను అందజేశారు.పిలాయిపల్లి కాలువ నీటి ద్వారా పెద్ద కాపర్తి చెరువు నిండి, అలుగు నీరు అంతా ఆరెగూడెం గ్రామం మీదుగా చిన్న కాపర్తి చెరువులోకి రావటం వల్ల రైతుల పంటలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, రుద్రారపు బిక్షం, లోడే విష్ణుమూర్తి, కాంగ్రెస్ నాయకులు బోయపల్లి వెంకన్న, రుద్రారపు లక్ష్మయ్య, బీజేప నాయకులు గంగాపురం భాస్కర్, పొలిమేర నర్సింహా, బిఆర్ యస్ నాయకులు పెరిక సైదులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు వీరమళ్ళ వెంకటేష్, దేశపాక సైదులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
మంగళవారం | సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలి: ఎంఈఓ



నవతెలంగాణ-కోదాడ రూరల్

ఉపాధ్యాయులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జాలి ఫ్యూచర్స్ ఇన్ ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, దృష్టి పెట్టి, ప్రాథమిక స్థాయి నుండి ఆంగ్ల భాష బోధన సామర్థ్యాలు మెలుకువలు పూర్తిస్థాయిలో సాధించడానికి సూర్యాపేట జిల్లా లో ప్రత్యేకంగా ఇంగ్లీష్ పొనీటిక్స్, కమ్యూనికేషన్స్ స్కిల్స్ డెవలప్మెంట్, కార్యక్రమాన్ని, ప్రత్యేకంగా రూపొందించిన ప్రింటెడ్ మెటీరియల్‌తో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. మొత్తం శిక్షణా కార్యక్రమం 8 రోజులపాటు నాలుగు స్పెల్స్‌గా ప్రతిస్పెల్‌లో రెండు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మళ్ళీ డిసెంబర్‌లో 2వ స్పెల్ శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి మార్కండేయ, ట్రైనర్ యోగిత, సీఆర్పీ సుజాత పాల్గొన్నారు.

పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల వినతి

నవతెలంగాణ-చివ్వెంల



గ్రామ పంచాయతీలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రాంట్ ద్వారా నిధులు విడుదల చేయాలని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఎస్ఎఫ్‌సి నిధులు విడుదల చేయకపోవడంతో కార్యనిర్వహణ భారం కార్యదర్శులపై పడిందని అప్పులు చేసి గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు విడుదల కాకపోవడంతో ట్రాక్టర్ ఈఎంఐ, ఇతర ఖర్చులకు నిధులు లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశాలు, వీఓఏలు సహకరించడం లేదని అత్యవసర పరిస్థితుల్లో వారికి శాఖాపరమైన ఆదేశాలు జారిచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో దయాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జమిలీకి ఆమోదం.. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)



జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూరు గ్రామంలో జరిగిన సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. 2029 నుంచి ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్‌లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తు వస్తున్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గతేడాది 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది అన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకపోవడం వేదాలు వ్యవసాయ కార్మికులను మోసం చేయడమేనని ఆరోపించారు.రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మిస్తామని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని మాయమాటలు చెప్పారు. తప్ప ఏ ఒక్క కుటుంబానికి ఇల్లు కట్టించలేదన్నారు.ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు వెంటనే పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు చింత రెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ మహాసభకు అవిరే పద్మ, సానబోయిన ఉపేందర్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, మండల కార్యదర్శి ఆవిరి అప్పయ్య, మండల కమిటీ సభ్యులు దండ శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, నూకల గిరి ప్రసాద్ రెడ్డి, ఎరుకల నాగరాజు, ఎల్లుట్ల లింగయ్య, సానబోయిన శ్రీశైలం, వరద గురువయ్య, కొమ్ము ముత్తయ్య, కుంభం మల్లయ్య, నావిల రవి, లింగయ్య, నవిల గురువయ్య ,వరికుప్పల మహేష్, జుజ్జూరి సతీష్, అవిరె నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ప్రజాసమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) లక్ష్యమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అలాగే మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. సూర్యాపేట మున్సిపాలిటీ 11వ వార్డు రాయినిగూడెం గ్రామంలో సోమవారం 12వ శాఖ మహాసభ సెవెన్ హిల్స్ కాలనీలో నిర్వహించిన సభకు హాజరై మాట్లాడారు. మహిళలు అనేక సమస్యలు పై పోరాడుతూ ఉద్యమాలలో పాల్గొంటున్నారని, రాష్ట్రవ్యాప్తంగా స్త్రీలపై పెరుగుతున్న హింస, వివక్షత, అసమానత, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారనీ అన్నారు. రైతు రుణమాఫీ అందరికీ చేయకుండా కొందరికే రుణమాఫీ చేయటం కరెక్ట్ కాదు అని అందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని, అలాగే రైతు భరోసా విధి విధానాలను పూర్తి చేయాలన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే విషయం పక్కన పెట్టి, ప్రజల దృష్టి మళ్లించటానికి జమిలి ఎన్నికల ను ముందుకి తీసుకువచ్చింది అన్నారు. నూతనంగా ఎన్నికైన నూతన శాఖ కార్యదర్శిలు ఒకటవ శాఖ నల్ల మేకల అంజయ్య, రెండవ శాఖ కామళ లింగయ్య, మూడవ శాఖ నారాయణ వీరారెడ్డి,ఈ శాఖ మహాసభలో త్రీ టౌన్ కార్యదర్శి మేకరబోయిన శేఖర్, జిల్లా కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, మేకరబొయిన సైదమ్మ, మండల కమిటీ సభ్యులు మ%శీ%దడి రాంరెడ్డి, శాఖా సభ్యులు గట్టపెల్లి సత్తిరెడ్డి, కట్కూరి సోమిరెడ్డి, రావుల కృష్ణ, మానిక పర్శరాములు, గోపిరెడ్డి దామోదర్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సందరబొయిన ఉప్పయ్య, విరా శేఖర్,మానిక నాగరాజు,నల్ల మేకల సైదమ్మ, నల్లమేకల జానమ్మ,గుద్దేటి సుగుణమ్మ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గొర్రె మృతి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



విద్యుద్ఘాతంతో ఘాతంతో గొర్రె మృతి చెందిన ఘటన సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో చోటుచేసుకుంది.

రామచంద్రపురం గ్రామానికి చెందిన తండా వెంకటయ్యకి చెందిన గొర్రెలను ఎప్పటిలాగే మేపి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చాడు. కానీ అతని మందలో ఒక గొర్రె రోడ్డు పక్కన ఉన్న సబ్ స్టేషన్ 25కేవీ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వచ్చి కరెంట్ షాక్‌తో చనిపోయిందని ఆలస్యంగా గుర్తించాడు. వెంటనే లైన్మెన్‌కి విషయం తెలిపాడు. అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచ వేయకపోవడంతోనే తన గొర్రె చనిపోయిందని, అందుకు నష్టపరిహారం డిపార్ట్మెంట్ తరపున అందించాలని కోరాడు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు ఎనిమిది మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఆసరాగా ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి తాసిల్దార్ షేక్ జాన్ మహమ్మద్, మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్, పేరాల వీరేష్ , కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

సీడ్స్ ఫెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్ డీలర్ల మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తుంగతుర్తి




సీడ్స్ పెస్టిసైడ్ అండ్ ఫెర్టిలైజర్ డీలర్ల మండల కమిటీని సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుంగతుర్తి డివిజన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పూసపెల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా మేనేని మాధవరావు, అధ్యక్షులుగా నిమ్మల వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శిగా బొల్లం సైదులు యాదవ్ కోశాధికారిగా ఆకుతోట సోమన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు బండారు నాగన్న, సామా వెంకటేశ్వర్లు, బోయిని కొమరయ్య, మడిపెద్ది గణేష్, లింగయ్య, వెంకటేష్, సత్యనారాయణ, బయ్య బద్రి పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డీటీఎఫ్ కృషి'

నవతెలంగాణ-తుంగతుర్తి



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డీటీఎఫ్ కృషి చేయడంతో పాటు ముందంజలో ఉంటుందని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వం జీవో.నెం.25 ను తీసుకువచ్చి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మొదలుపెట్టిందని అన్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిద్దిక్ పాషా, మిర్యాల మధు, మడిపెద్ది వెంకన్న, మండల బాధ్యులు నవీన్ ప్రసాద్, హకీమ్, కోటయ్య వెంకటమల్లు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గంలో మంత్రి పర్యటన

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో వరదల దాటికి తెగిన చెరువులను కాలువ గండ్ల వద్ద జరుగుతున్న పనులను పరిశీలన నిమిత్తం నేడు నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి పర్యటించనున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11:30 గంటల సమయంలో నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం ఎన్ఎస్పీ కాలువ గండి పడిన ప్రదేశానికి చేరుకొని మరమ్మతుల పనులను పరిశీలన, మధ్యాహ్నం 12:30 గంటలకు చిలుకూరు మండలం ఆర్లగూడెం గ్రామ సమీపంలో ఆర్కే మేజర్ గండి మరమ్మతు పనులను పరిశీలిస్తారు. అనంతరం 1:30 గంటలకు సమయంలో చిలుకూరు మండలం నారాయణపురం చెరువు గండి మరమ్మతు పనులను పరిశీలించనున్నారు. అనంతరం హుజూర్నగర్ నియోజకవర్గంలోని పలు కాలువగండి పడిన ప్రదేశాలను పరిశీలించనున్నారు. 6 గంటల నుండి 8 గంటల వరకు అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కార్మిక వర్గానికి వ్యతిరేకమైన నూతన లేబర్ కోడ్స్‌ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ డిపోలో సీఐటీయూ ఆర్టీసీ కార్మికులు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో కార్మిక చట్టాలు సాధించుకున్నారని పిఎఫ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవులు, కనీస వేతన హక్కు, యాజమాన్యంతో బేరసారాలడే హక్కులను సాధించుకోగలిగామని వీటి స్థానంలో వేతన కోడ్, వర్కింగ్ కండిషన్స్ కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్ సామాజిక భద్రత కోడ్‌లుగా విభజించి కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల్ని హరించే విధంగా చట్టాలను తీసుకువచ్చిందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో యూనియన్ల అనుమతి లేకపోవడం వల్ల కార్మికుల పక్షాన యాజమాన్యంతో మాట్లాడే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో స్టాఫ్ ఎండ్ వర్కర్ ఫెడరేషన్ కార్యదర్శి ఆర్ సోమన్న, ఏఎస్ రావు, చారి, శ్రీకాంత్, నరసయ్య, ఇమామ్ పాషా, సైదులు, రాజు, వినయ్, కరిముల్లా పాల్గొన్నారు.


కోదాడ రూరల్..

ప్రసాద్ బాబాయ్ వెంకన్న సైదులు శ్రీను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి శీతల రోశపతి అన్నారు. సోమవారం ఆల్‌ట్రేడ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో హైదరాబాదులో సెంటర్ లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులకు ఉరితాళ్లుగా మారాయన్నారు. వెంటనే వాటిని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి అధ్యక్షులు ఎం కె బోస్ రాష్ట్ర నాయకులు ఎం కె


హుజూర్‌నగర్..

సూర్యాపేట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని పూర్తిగా యాజమాన్యాలకు అనుకూలమైన కార్మిక వర్గానికి వ్యతిరేకమైన నూతన లేబర్ కోడ్స్‌ని రద్దు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్


సూర్యాపేట

ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ డిమాండ్ చేశారు. జాతీయ కార్మిక సంఘాల బ్లాక్‌డే పిలుపులో భాగంగా సోమవారం స్థానిక డిపోలో ఆర్టీసీ కార్మికులు నల్ల బ్యాడ్జి ధరించి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. ఎస్‌డబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శులు డి.రవికుమార్ ,వి.లక్ష్మయ్యలు మాట్లాడుతూ లేబర్‌కోడ్‌లు అమల్లోకి వస్తే ఆర్టీసీలో ఇప్పుడున్న దుర్భర పరిస్థితులు, బానిసత్వం, అణచివేత శాశ్వతం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆర్టీసీ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మరో పోరాటానికి సన్నద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రమేష్, వెంకన్న, గజ్జి శ్రీను, లింగయ్య ,శ్రీధర్, వీరయ్య, జీఎం రావు, అంజయ్య, శ్రీను, శ్రీకంట్లం, కృష్ణ, నర్సయ్య, హంజద్ నాయక్, యాకమ్మ, సావిత్రి, సైదమ్మ ,ఉమా రాణి, ఎల్లమ్మ, జరీన బేగం, సుజాత, సత్యవతి, కౌసల్య, రేణుక పాల్గొన్నారు.

ప్రతి కార్మికునికీ అండగా ఉంటాం

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి



మార్కెట్లో పని చేసే ప్రతి కార్మికునికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 285 మంది హమాలీలకు, దడ్వాయి 26, స్వీపర్ 76 మందికి దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్లో కార్మికులు చెమట చుక్కలు తీస్తేనే మార్కెట్ పరిశుభ్రంగా ఉంటుందని మరియు మార్కెట్లో పనిచేసే ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులు ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు ఇవ్వడానికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, మండల పార్టీ అధ్యక్షులు నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత రాములు గౌడ్, పాలకుర్తి రాజయ్య, బత్తుల శ్రీను, పేరాల వీరేష్, జుమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

దుర్వాసన వెదజల్లుతున్న డ్రెయినేజీలు

- నిల్వ ఉన్న మురుగునీరు.. పెరిగిపోతున్న దోమలు
- రోగాల బారిన పడుతున్న కాలనీవాసులు

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని కొత్త గుడిబండ ఎస్సీ కాలనీలో మురికి కాలువలు పూడిక తీయక పోవటం వలన కాలువలు పూడి దుర్వాసన వెదజల్లుతున్నాయి. గ్రామపంచాయతీ సిబ్బంది పుడిక తీయకపోవడం వలన ఈ దుస్థితి ఏర్పడింది అని కాలనీవాసులు తెలుపుతున్నారు. అటుగా వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. కాలువలో నీరు పోక దోమలు పెరిగి విష జ్వరాలు వచ్చి ప్రజలు అనారోగ్యం పాలుఅవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారుల కు విన్నవించుకున్న ఫలితం లేదని తెలుపుతున్నారు. పై అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి అని గ్రామస్తులు కాలనీవాసులు కోరుతున్నారు.

దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం

రాజారావు గుడిబండ వాసి

డ్రైనేజీలో మురుగునీరు అనేక రోజులుగా నిల్వ ఉండడం వలన దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాము అంతేకాకుండా దోమలు పెరిగి జ్వరాల బారిన పడుతున్నాము అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి అని కోరుతున్నాము.

సమస్య పరిష్కరిస్తాం: ఎంపీఓ పాండురంగన్న

గుడిబండ గ్రామంలో డ్రెయినేజీలు ఈ దుస్థితిలో ఉన్నట్లు ఇప్పుడే నా దృష్టికి వచ్చింది. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రజావాణితో సమస్యలు సత్వర పరిష్కారం

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 149 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు 45 తహాశీల్దార్‌లకు, 16 ఆర్డీవో 7 దరఖాస్తులు, మున్సిపల్ కమిషనర్లకు 7 దరఖాస్తులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి 11 దరఖాస్తులు, జిల్లా పంచాయతీరాజ్ అధికారికి 12 దరఖాస్తులు, పీడీ మెప్మా 8 దరఖాస్తులు, ఇతర శాఖలకు 43 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 3 నుండి 9వరకు జరగనున్న ఓపెన్ స్కూల్ 10వ తరగతి ఇంటర్మీడియెట్ పరీక్షలకు అన్ని ఏర్పాటు చేయాలన్నారు. నేడు సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టరేట్ నందు సమావేశం కలదు కావున కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేయాలని సమావేశానికి అధికారులందరూ తమ పూర్తి నివేదికను సిద్ధం చేసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్ డి ఆర్ డి ఓ వీవి అప్పారావు సిపిఓ ఎల్ కిషన్ అన్ని శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్పీపై చర్యలు తీసుకోవాలి

- మహిళా సంఘం సభ్యురాలు కలెక్టర్‌కి వినతి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మహిళ పొదుపు సంఘం లోన్‌డబ్బుల విషయంలో సభ్యురాలిని దూషించిన ఘటనలో ఆర్పీ అన్నెపర్తి రాణిపై చర్యలు తీసుకోవాలని భాదితురాలు పర్వతం భాగ్యమ్మ, గోదూరి బిక్షపతిలు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌ను కోరారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలాజీనగర్‌లో ప్రియదర్శిని మహిళా సంఘం ఎస్-ఎల్ఎఫ్ 2లో గత కొంత కాలంగా సభ్యురాలిగా ఉండి పొదుపు కడుతున్నామని నాలుగు సంవత్సరాల గడువుతో లక్ష రూపాయల రుణం నాలుగు సంవత్సరాల వ్యవధిలో కడతానని తీసుకున్నానని, భర్త చనిపోవడంతో పూర్తిగా కట్టలేకపోయానని తెలిపారు. ఇట్టి లోన్ విషయమై ఆర్పి తమ ఇంటి వద్దకు వచ్చి చెప్పుకోలేని బూతులు తిడుతూ పదిమందిలో తన పరువు తీసిందని ఆరోపించారు. సదరు సమభావన సంఘంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేసి తనని వేదిస్తున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

27 నుంచి సీపీఐ(ఎం) సమావేశాలు

నవతెలంగాణ-పాలకీడు

ఈనెల 27 నుండి అక్టోబర్ 10 వరకు పాలకీడు మండలంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యల కోసం పనిచేసిన పోరాటాలను సమీక్షించుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కర్తవ్యాలను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టే, మాతంగి ఏసురత్నం, నన్నే పొంగ రమేష్, ఎర్రెడ్ల మల్లారెడ్డి,తొరకొండ వెంకటేశ్వర్లు, దిద్దికుంట్ల పురుషోత్తం రెడ్డి, వడ్డే సైదయ్య పాల్గొన్నారు.

యువత స్వయం కృషితో ఎదగాలి

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్



యువత స్వయం కృషితో ఎదగాలని, కోదాడ ప్రజలకు అందుబాటులో స్పార్క్ కేఫ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడలోని గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన స్పార్క్ కేఫ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉన్నత తమకున్న నైపుణ్యాన్ని ఉపయోగించి వ్యాపారంలో రాణించి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం కేఫ్ నిర్వాహకులు గౌస్, రహీం, కరీం లకు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కాంగ్రెస్ నాయకులు బషీర్ భాయ్, స్థానిక కౌన్సిలర్ కోటిరెడ్డి, బాగ్దాద్, భాజాన్, అబ్బు పాల్గొన్నారు.

బడ్డీకొట్లు తొలగించొద్దంటూ ఎమ్మెల్యేకి వినతి..

కోదాడ పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉన్న బడ్డీకొట్లను తొలగించొద్దని పలువురు చిరు వ్యాపారులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వినతి పత్రం అందించారు. గత 20 సంవత్సరాలుగా చిన్న చిన్న బడ్డీ కోట్లు పెట్టుకుని ఉపాధి పొందుతూ బతుకుతున్నామని ఇటీవల కోర్టు వారు బడ్డి కోట్లను తొలగించాలంటూ నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘం గౌరవ సలహాదారులు బషీర్ భాయ్, అధ్యక్షులు రసూల్, బాజాన్, బాగ్దాద్, అబ్బు,మదర్సా, వెంకన్న, పాషా, విజయ్, నాగేశ్వరరావు, రాము, జ్యోతి,సుజాత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com

గురునాథ్‌పల్లి రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని గుర్‌నాథ్‌పల్లి గ్రామానికి వెళ్లే ఓటాగు దగ్గర రోడ్డు డ్యామేజీ కావడం వలన అక్కడి గ్రామంలోని ప్రజలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సొంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి ట్రాక్టర్లతో మొరం పోయించి చదును చేయించారు.దీంతో గ్రామ ప్రజలు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తోట భాస్కర్, తోట రమేష్, నరాముల కొమురయ్య నరాముల మల్లయ్య, తోట రామసుఖం తోట రఘుపతి, తోట నవీన్, రఘు, పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం ఆలేరు మార్కెట్ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూర్చుల జహంగీర్, మాజీ ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



అమలుకు నోచని హామీలు

- విద్య, వైద్యం పేదలందరికీ ఉచితంగా అందించాలి
- సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అలాగే ఉన్నాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య అన్నారు. సోమవారం మండలంలోని నిర్నెముల గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ 12వ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాదవుతున్నా ఇచ్చిన హామీలు అలాగే ఉన్నాయని విమర్శించారు.ఇండ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి సాయం అందిస్తామనడంతో అనేక మంది ఉన్న ఇండ్లను నేలమట్టం చేసుకొని ఎదురుచూస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి ఇరవై ఐదు వందల రూపాయలు ఇస్తామని అమలు చేయడంలేదని, విద్యా, వైద్యం పేదలందరికి ఉచితంగా అందించాలని కోరారు.ఆరు గ్యారంటీల అమలుకు గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసి పోరాడతామన్నారు. అనంతరం సీపీఐ(ఎం) నీర్నెముల గ్రామ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.పార్టీ గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా నాగటి అంజయ్య, సహాయ కార్యదర్శిగా బోయిని రామాచంద్రంను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెలపెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయినిఆనంద్, నాగటి ఉపేందర్, బండ జగన్మోహన్‌రెడ్డి,వల్లె వెంకట్‌రెడ్డి, నాగటి లక్ష్మణ్, నాగటి మహేష్, నెమనంది లింగయ్య, బోయిని మల్లేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తొట్ల కొమురయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-గుండాల

మండలంలోని నూనెగూడెం గ్రామానికి చెందిన తొట్ల కొమరయ్య మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు.కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం ఉదయం మరణించిన తొట్ల కొమురయ్య మృతదేహంపై ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ 1999 నుండి సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఏర్పాటుతో పాటు గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకదారుల సహకార సంఘం ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. కష్టకాలంలో సైతం కడదాకా పార్టీలో కొనసాగిన కొమురయ్య కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢసానుభూతిని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, ప్రధానకార్యదర్శి మద్దెపురం రాజు,సహాయ కార్యదర్శి ఎల్లాంల సత్యనారాయణ, సీపీఐ(ఎం) మండల నాయకులు పోతరబోయిన సత్య నారాయణ జిట్ట సత్తయ్య,తొట్ల యాదగిరి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మదర్,విజయ్‌డెయిరీలను కాపాడుకుంటాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మదర్ డైయిరీ,విజయ్‌డెయిరీలను కాపాడుకుంటామని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య తెలిపారు.సోమవారం ప్రభుత్వవిప్ బీర్లఐలయ్య, ఉమ్మడిరంగారెడ్డి, నల్లగొండ జిల్లాల నార్మాక్స్ మదర్ డెయిరీ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డిలు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న సంస్థకు చేయూతనిచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ రైతులకు బోనస్ ఇస్తానని చెప్పి పదేండ్లుగా విజయడైయిరీని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.రైతులకు సంబంధించిన డైయిరీలకు రూ.100కోట్ల బకాయిలు పడ్డాయన్నారు.విజయ,మదర్ డెయిరీలను నిర్వీర్యం చేసి తన స్వొంత కంపెనీలతో నకిలీ పాలతో ఆస్పత్రులకు,హాస్టల్స్‌కు పంపిణీ చేశారన్నారు. తెలంగాణలో రైతులకు చెల్లించాల్సిన బోనస్ ఇస్తూ.రైతులకు పెద్దపీట వేస్తామన్నారు. టెండర్ల ద్వారా ఆస్పత్రులకు, హాస్టళ్లకు పాలను సరఫరా చేస్తామన్నారు.గత పదేండ్లలో డెయిరీలో బీఆర్ఎస్ నాయకులు పంది కొక్కుల్లా మెక్కారని,డెయిరీలలో జరిగిన అవినీతిపై విచారణ చేయిస్తామన్నారు.



శంకర్ మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని జమీలాపేట గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, గ్రామశాఖ మాజీ కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి బ్యాగరి శంకర్ మృతి ఈ ప్రాంత ఉద్యమానికి తీరనిలోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు. శంకర్ అకాల మృతికి సీపీఐ(ఎం)గ్రామ, మండల కమిటీ ఆధ్వర్యంలో శంకర్ మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ శంకర్ జమీలాపేట్, రాయరావుపేట్, జియాపల్లి, గ్రామాలలో పార్టీ నిర్మాణంలో కీలకంగా పనిచేశారన్నారు.మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన వ్యవసాయ కూలీలను సమీకరించి కూలీ రేట్లు పెంచాలని, రైతుల దగ్గర జీతాలు ఉన్న జీతగాళ్ల సంఘాలను నిర్మాణం చేసి నెలనెల జీతం పెంచాలని పెద్దఎత్తున వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలలో ముందుండి ఉద్యమంలో పనిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి రేసు రామచంద్రారెడ్డి, మండల కమిటీ సభ్యులు ఎరుకలభిక్షపతి, మండల నాయకులు బండారు శ్రీరాములు, ఎరుకలిఎల్లయ్య, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



దొంగల ముఠా అరెస్టు

- భువనగిరి డీసీపీ రాజేశ్‌చంద్ర

నవతెలంగాణ-బొమ్మలరామారం

కొన్ని రోజుల నుండి రాగి తీగల చోరీకి పాల్పడుతున్న ఎనిమిది మంది సభ్యులను సోమవారం తెల్లవారు జామున మండలంలోని రామస్వామి తండా సమీపంలో విద్యుత్ స్తంభాలపై అల్యూమినియం వైర్ల చోరీకి పాల్పడుతుండగా విషయం తెలుసుకున్న బొమ్మలరామారం పోలీసులు దొంగల ముఠానుచాకచక్యంగా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుకు సంబంధించిన వివరాలను డీసీపీ వెల్లడించారు.బిక్రంకుమార్ సింగ్,మహేందర్‌రాం, రాంకుమార్ సింగ్,గోవింద్‌మండల్, శ్రావణ్‌మహేతో, ప్రదీప్‌కుమార్‌మిశ్రా, రాజ్‌కుమార్‌రాయ్ ముఠాగా ఏర్పాడ్డారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి,మల్కాజిగిరిజోన్ లలో రాత్రి సమయంలో ఎలక్ట్రికల్ పోల్స్ నుండి అల్యూమినియం విద్యుత్ వైర్లు,ట్రాన్స్‌ఫార్మర్ల నుండి రాగి తీగల చోరీలకు పాల్పడుతున్నారు. వీరంతా కలిసి 46 దొంగతనాలకు పాల్పడ్డారు.నిందితుల నుండి రూ.2.73లక్షల నగదు, ఎర్టీగా కారు, ట్రాలీఆటో, మారుతీ ఎక్సల్-6, 200 కిలోల రాగివైరు, 8 మొబైల్‌ఫోన్స్,చోరీలకు పాల్పడిన పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మొత్తం విలువ సుమారు రూ.35 లక్షలు ఉంటుంది.దొంగలముఠాను పట్టుకున్న బొమ్మలరామారం ఎస్సై శ్రీశైలం,హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ రాజు,మెహబూబ్‌లను డీసీపీ అభినందించారు.



బీసీలు బ్యాక్‌బోన్‌గా మారబోతున్నారు

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీసీలు చైతన్యవంతులని,రానున్న రోజుల్లో రాజకీయ వ్యవస్థలో బ్యాక్‌బోన్‌గా మారబోతున్నారని, ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టాభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. సోమవారం హైదరాబాద్ మాదాపూర్‌వెస్టిన్ హోటల్‌లో బీసీ రాజకీయచైతన్యవేదిక సభలో ఆయన హాజరైమాట్లాడారు.బీసీలంటే చిన్నచూపు ఉండే రోజులు పోయాయన్నారు.బీసీ రాజకీయ చైతన్య సమావేశాల ఉద్దేశం తమ వాటా తమకు దక్కాల్సి ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కులాలవారీగా జనాభా లెక్కలు సేకరించాలని, స్థానిక సంస్థలఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని,కామారెడ్డి డిక్లరేషన్ కంపల్సరిగా అమలు చేయాల్సి ఒందేనన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామాలయానికి కుర్చీలు, ఫ్యాన్లు బహూకరణ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం వివేకానంద యువజనసంఘానికి (రామాలయం) దుర్గామాత ఉత్సవ నూతనకమిటీ అధ్యక్షులు పొట్టబత్తిని మల్లికార్జున్ 20 కుర్చీలు, పల్లె శ్రీనివాస్‌గౌడ్ 20 కుర్చీలు, కిసరి వెంకటేష్‌గౌడ్ 5 ఫ్యాన్లను సోమవారం బహూకరించారు. వారికి వివేకానంద యువజన సంఘం తరపున ధన్యవాదములు తెలిపారు.

బీఆర్ఎస్ మంచి నాయకున్ని కోల్పోయింది

నవతెలంగాణ-రాజపేట

కుర్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండలబీసీ సెల్ నాయకులు జూకంటి అయిలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరమని, ఆ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందని, ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం బాధాకరమని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు.సోమవారం మండలంలోని కుర్రారం గ్రామంలో మృతుని మృతదేహానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, రాములునాయక్, మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిళ్ళకుదురురాజు, జూకంటిబాలస్వామి, గజ్జలరాజు, రేకులపల్లిమల్లారెడ్డి, గుర్రంబాబు, కిషన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయం అధికారులు సమయపాలన పాటించకుండా ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఇష్టారాజ్యాంగ ప్రవర్తిస్తున్నారు. సోమవారం జర్నలిస్ట్ బృందం ఉదయం 10:30 నుండి 11:30 వరకు కార్యాలయం వద్ద ఫోకస్ పెట్టగా గతంలో ప్రజలు చెప్పిన ఫిర్యాదులు నిజమని రుజువయ్యాయి. కార్యాలయ బాస్ అయిన ఎంపీడీవో నాగవేణి 11:30 నిమిషాల వరకు కార్యాలయానికి రాలేదు. వివరాల కోసం ఫోన్ చేయగా స్పందించలేదు.ఎంపీఓ కిషన్ 12 గంటల వరకు కూడా రాలేదు.ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా కాల్వపల్లి, నమిల గ్రామాలను సందర్శించినట్లు, ఎంపీఓ టూర్ వివరాలు తెలియదని సమాధానం ఇచ్చారు.జర్నలిస్టుల బృందం కార్యాలయం వద్ద ఉన్న గంటన్నర సమయంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు మహిళలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు పరిష్కారం కోసం సలహా కోసం రాగా అతి ముఖ్యమైన ఎంపీడీవో, ఎంపీవో అధికారులు అందుబాటులో లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.విషయాన్ని ఎంపీడీవో,ఎంపీఓ, సూపరి ంటెండెంట్ దృష్టికి జర్నలిస్టుల బృందం తీసుకెళ్లగా ఫలితం లేదు.ఎంపీడీవో కార్యాలయంలో సమయపాలన పాటించని వివరాలు వీడియోలను కలెక్టర్,డీపీఓ, కలెక్టర్ సీసీలకు జర్నలిస్టుల బృందం వాట్సాప్ ద్వారా పంపింది.



స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అన్నారు.స్వాములవారి లింగోటం గ్రామంలో సీపీఐ(ఎం) 11 గ్రామ మహాసభ సోమవారం పల్చం దశరథ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాదేవి సైదులు మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీలలో నిధులు లేక గ్రామపంచాయతీలు వెలవెల పోతున్నాయన్నారు. గ్రామ మహాసభలో నూతన పార్టీ కార్యదర్శిగా పల్చం శంకరయ్య , సహాయ కార్యదర్శిగా బందెల ఈశ్వర్ లను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్యపల్లె మధుకృష్ణ, బోయ యాదయ్య సిపిఎం నాయకులు పున్న లక్ష్మయ్య, కోమటి గోవర్ధన్,దూసరి వెంకటేశం,జిల్లా భిక్షపతి, పల్చం వెంకటేశం,గంజి గణేష్ జిల్లా నరసింహ,ఉప్పు భద్రయ్య,పల్చం శంకరయ్య,బాత రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలును సోమవారం ఆలేరు పట్టణానికి చెందిన, ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ మర్యాదపూర్వకంగా కలిశారు.తన నియమాకానికి సహకరించినందుకు ఎమ్మెల్యేకు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులెదుర్కుంటున్న సమస్యల పరిష్కారంలో ఐఎన్టీయూసీ ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు.నా సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇప్ప ప్రభాకర్, శ్రీనివాస్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



లేబర్ కోడ్ ప్రతుల దహనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల కింద 44 చట్టాలను నాలుగుకోడ్‌లుగా మార్చి పార్లమెంట్‌లో ఆమోదించుకున్న రోజు సెప్టెంబర్ 23 దీని నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్‌ల జీవో ప్రతులను మండల కేంద్రంలో సోమవారం బస్టాండ్ వద్ద ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, పద్మసుదర్శన్, నాయకులు ఇక్కిరికుమార్, కుర్రి సత్యనారాయణ, సర్నెట వెంకటేష్, కోమిడిగోపాల్‌రెడ్డి,వరుమడ్ల శ్రీను, తమ్మడి అంజయ్య పాల్గొన్నారు.



ఏటీఎంకు మరమ్మతులు చేపట్టాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆరు నెలలుగా పని చేయని ఎస్బీఐ ఏటీఎంను బాగు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరుతూ సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కూరెళ్ల నర్సింహాచారి మాట్లాడుతూ ఆరు నెలలుగా ఎస్‌బీఐ ఏటీఎం పనిచేయకపోవడంతో ప్రజలు ఆర్థికఅవసరాలు తీర్చుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, వనం ఉపేందర్, స్వామి, లింగస్వామి, అంకం మురళి తదితరులు ఉన్నారు.



రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయొద్దు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరంలో ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్రంలో అమలుపరిచే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ 2020 సంవత్సరంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలుపరచలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని ఆలోచన సరికాదన్నారు. జాతీయ విద్యా విధానం వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమైన పరిస్థితి ఉన్నదని తెలిపారు.విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 27న హైదరాబాదులో జరిగే విద్యార్థిగర్జనను విద్యార్థులు లోక మంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, నాగరాజు, కార్తీక్,భవాని శంకర్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) రామన్నపేట పట్టణ కార్యదర్శిగా లెనిన్

నవతెలంగాణ-రామన్నపేట

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు మునికుంట్ల లెనిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సహాయ కార్యదర్శిగా కందుల హనుమంతు ఎన్నికయ్యారు.ఎర్రజెండానే ప్రాణంగా బతికిన కుటుంబం నుంచి వచ్చిన తల్లిదండ్రులు కమ్యూనిస్టుగాని జీవనం సాగించి పార్టీ బలోపేతానికి వారి సహకారం అందించారు.ఆ కుటుంబానికి చెందిన మునికుంట్ల లెనిన్ రామన్నపేట పట్టణకార్యదర్శిగా ఇటీవల నిర్వహించిన పార్టీ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా లెనిన్ సోమవారం మాట్లాడుతూ ఎర్రజెండా అంటే మక్కువని, ఆ జెండాను చూస్తూనే తిరిగానన్నారు.తన తల్లిదండ్రులు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారని తెలిపారు.



రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామానికి చెందిన రైతు నల్లమాసు మహేందర్ (36) అకస్మాత్తుగా మృతిచెందగా, ఆయన కుటుంబానికి చందుపట్ల బ్యాంకు తరపున 30000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ మందాడి లక్ష్మీ నరసింహరెడ్డి, డైరెక్టర్లు బూరుగు సౌజన్య లక్ష్మారెడ్డి, నల్ల లక్ష్మీ, పెద్దింటి మల్లారెడ్డి, నల్లమాసు రాములు, ముస్కు నవీన్ కుమార్‌రెడ్డి, సయ్యద్ హనీఫ్ , సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

హన్మాపురంలో నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం హన్మాపురం గ్రామ సర్వేనెంబర్ 28 ప్రభుత్వ భూములు మూడేండ్ల నుండి నిరుపేద కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంతుకె.జెండగేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడారు.కలెక్టర్ ఇంటి స్థలాలు,ఇండ్లు ఇప్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేకంగా దీనికి బడ్జెట్ కేటాయించి 300 మంది నిరుపేదలకు కొత్త ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో నాగపురి యాదగిరి, అబ్బులు, శ్యామల, కృష్ణవేణి, శ్రీలత, బాలమణి రేష్మ రజియా బేగం, వరలక్ష్మికేతమ్మ ఉన్నారు.

బిడ్డకు ఆహారలోపం లేకుండా తల్లి చూసుకోవాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

బిడ్డకు ఆహారలోపం లేకుండా తల్లి చూసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ నంజుమునిషా అన్నారు.సోమవారం మండలంలోని ములకలపల్లి అంగన్వాడీకేంద్రంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సులోచన,శ్యామల, ఆశావర్కర్ అంబిక,ఆయా మాధవి, తల్లులు పాల్గొన్నారు.

వాటర్ పైప్‌లీకేజీ

- వృథాగా పోతున్న నీరు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రంలోని దుబ్బాక రోడ్డులోని చెరువుఅలుగు వద్ద రోడ్డుపైనే నీర్నెముల, లక్ష్మాపురం గ్రామాలకు వెళ్లే మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజై మీరు చిమ్ముతూ వృథా అయిపోయింది. చిమ్ముతున్న నీరు ఫౌంటెన్‌ల దర్శనమిచ్చిన దృశ్యం సోమవారం కనిపించింది.రోడ్డుపై నీరంతా చిమ్ముతుండడంతో అటు వెళ్లే వాహనదారులు తడిచి పోతామన్న ఆలోచనతో కొద్దిసేపు వాహనాలను పక్కకు నిలిపివేసి నెమలిపురి విప్పి ఆడుతున్న దృశ్యంలా కనిపించడంతో ఆసక్తిగా ప్రజలు తిలకించారు. మిషన్ భగీరథ అధికారులకు సమాచారం ఇవ్వడంతో నీటి సరఫరాను నిలిపివేశారు.



అంతర్జాతీయ సంజ్ఞా భాషాల దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవం సందర్భంగా సంకేత భాష హక్కుల కోసం సైన్ అప్ చేయండి ఈ థీమ్ పురస్కరించుకొని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లెపల్లి పీహెచ్‌సీ అధికారి యామిని శృతి హాజరై మాట్లాడారు.వయస్సు పైబడ్డవాళ్ళలో వినికిడి లోపం రాకుండా తీసుకోవాల్సిన జాగ్ర త్తలపై అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్లు మురళీమోహన్, కాంచన, తులసి, ప్రీతి, విజయ, సురేష్‌కుమార్, కృష్ణయ్య, వసుధ, ఉమాదేవి, మహమూనా, మంగ, హరిదేవి, అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.నందనం సబ్‌సెంటర్ పరిధిలోని నమాత పల్లి గ్రామంలో పోషణ లోపం ఉన్న చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.



మార్కెట్‌యార్డ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-తుర్కపల్లి

ఆలేరు మార్కెట్ యార్డ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.ఆలేరు మార్కెట్ యార్డ్‌ను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతానన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతుల సమస్యలను పరిష్కరించి రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన, తన పదవి స్వీకారోత్సవానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావుకు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పట్టునాయక్, కూర్చుల జహంగీర్, మాజీ ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, నాయకులు వినోద్‌నాయక్, సురేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కట్టుకున్న భర్తను ,తల్లిదండ్రులను కోల్పోయి అన్న దగ్గర ఆశ్రయం పొందుతున్న ,ఆలేరు పట్టణానికి చెందిన ఆకోజు రమాదేవి, ఆశ్రయం పొందుతున్న అన్న ఇటీవల మృతి చెందడంతో ఆలేరు జెడ్పీహెచ్ఎస్ 1993/94 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులుసోమవారం రమాదేవిని పరామర్శించారు.తమ వంతుగా రూ.40వేల ఆర్థికసాయం, 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల దేవి, జూకంటి మంజుల, బాశెట్టి సుజిత, పోరెడ్డి విమల, చిరిగె శ్రీలత, మిట్టపల్లి షర్మిల, శకుంతల,లక్ష్మి, శ్రీదేవి బందెల సుభాష్, శ్రీరామోజు రవీందర్, చిప్ప ప్రభాకర్ ఎంఏ హమీద్, నర్సింగరావు, ఎస్.ప్రవీణ్, ఖదీర్‌పాషా, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన'

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వస్తుందని తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, స్థానిక 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పట్టణంలో మహిళా కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో సభ్యత్వ నమోదును విస్తృతంగా నిర్వహిస్తున్నామని, సభ్యత్వం తీసుకుంటున్న ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారకని పేర్కొన్నారు.

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు

నవతెలంగాణ-చిలుకూరు

నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమ స్యలపై పోరాటాలు కొనసాగిస్తామని నూ తనంగా ఎన్నికైన బేతవోలు సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి పిల్లి వీర మల్లు, ఆచా ర్యులగూడెం శాఖ కార్యదర్శి గట్టు లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని బేతవోలు గ్రామంలో వారు మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల కోసం కృషి చేస్తామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామన్నారు ఈ కార్యక్రమంలో అమరబోయిన కృష్ణ లింగయ్య ముత్తయ్య పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికల విధానాన్నికేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని కల్వలపల్లి గ్రామ శాఖ మహాసభను ఎర్ర గోపాల్ నగర్‌లోనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలీ ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తున్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని విమర్శించారు. మండలంలోని కాలవలపల్లి గ్రామంలో వివిధ వార్డులలో డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామానికి నిలిపివేయబడిన బస్సును పునర్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం వంటేపాక అయోధ్యను గ్రామ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .వంటపాక రమేష్ అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్, సాగర్ల మల్లేష్, శివార్ల వీరమల్లు, పర్నె అమరేందర్ రెడ్డి, కన్నెబోయిన యాదయ్య, వీరమల్ల కృష్ణయ్య, వంటెపాక అయోధ్య, ఎర్ర మహేందర్, ఎర్ర కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువును సర్వేచేసి గండ్లు పూడ్చాలి

- కలెక్టర్‌కు మాజీ సర్పంచ్ శంకర్ వినతి

నవతెలంగాణ-చిలుకూరు



భారీ వర్షాల కారణంగా తెగిపోయిన చెరువుగండ్లను పూడ్చాలని, అలాగే చెరువును సర్వేచేసి 300 ఎకరాల చెరువును తేల్చాలని నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ తమనబోయిన శంకర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలో ఊర చెరువు 300 ఎకరాలు ఉండగా ప్రస్తుతం చెరువు 100 ఎకరాలు మాత్రమే ఉందన్నారు. 100 ఎకరాల చెరువు అకాల వర్షాల వలన ఐదు చోట్ల తెగిపోవడంతో అధికారులు మరమ్మతులు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామానికి చెందిన మత్స్య కార్మికులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చెరువు 300 ఎకరాలు అయితే శిఖం భూమిని ఆక్రమించిన వారిని వెంటనే తొలగించి 300 ఎకరాల చెరువును నిరూపితమైనప్పుడు మాత్రమే గండ్లు పోయాలన్నారు. చెరువులు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తమనబోయిన రమేష్ లింగస్వామి వెంకటేశ్వర్లు పల్ల రామి రెడ్డి సోమగాని ఈశ్వర్ మట్టయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండల కేంద్రంలో 39 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ తాను తుంగతుర్తి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి కల్యాణలక్ష్మి చెక్కులు ఐదు కోట్లా 23 లక్షలా 48 వేల రూపాయల చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 98 లక్షల చెక్కులు అందజేశానన్నారు. తాను. ఎమ్మెల్యేగా గెలవకుంటే బిక్కేరువాగులో దోసెడు ఇసుక ఉండకుండా చేసే వారన్నారు. అడ్డగూడూరు మండలానికి ఐటిఐ కాలేజీ, రైతులు చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న బునాదిగాని కాలువను త్వరలో తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం పలువురు నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, వ్యవసాయ అధికారి మధుసూదనాచారి, ఎంపీఓ ప్రేమలత, ఆర్ఐ ఉపేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయాదవ్, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, ఇటికాల చిరంజీవి, వల్లంబట్ల రవీందర్, లక్ష్మయ్య,బాలెంల విద్యాసాగర్, బాలెంల సురేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు వీరలక్ష్మి పాల్గొన్నారు.

యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలపై శిక్షణ

- ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు అనే అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని ముత్తిరెడ్డిగూడెం రైతు వేదికలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్ మాట్లాడారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషనాత్మక సదస్సు నిర్వహించామన్నారు.గ్రామంలో గల వనరులను వివరిస్తూ, అధిక దిగుబడికి పాటించాల్సిన మెళకువలను రైతులకు, గ్రామస్తులకు వివరించారు. ప్రస్తుతం వివిధ పంటలలో చేపట్టాల్సిన చీడపీడల యాజమాన్యాన్ని రైతులకు వివరించారు. యాసంగి లో వరికి ప్రత్యామ్నాయంగా వేసుకోదగ్గ ఆరుతడి పంటల వివరాలను రైతులకు తెలిపారు.వ్యవసాయ కూలీలకూలీ ఖర్చు, శ్రమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో గల ప్రత్తి పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించి యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో సేద్య విభాగం శాస్త్రవేత్త కే మమత, వ్యవసాయ విస్తరణాధికారి సంధ్య, గ్రామ కార్యదర్శి కృష్ణ, వైష్ణవి, సాయి సుప్రజా, అనిత, మాధురి,పద్మబీ అభ్యుదయ రైతులుసోములు, మల్లేష్, పాండు, సత్యం పాల్గొన్నారు.

మహా రుద్రాభిషేకానికి అనుమతివ్వండి

- కలెక్టర్, ఎస్పీలను కలిసిన నిర్వాహకులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



అక్టోబర్ 27న పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఎనిమిది అడుగుల మట్టి శివలింగానికి మహా రుద్రాభిషేకానికి అనుమతి ఇవ్వాలని సోమవారం నిర్వాహకులు కలెక్టర్, ఎస్పీలను కోరారు. మహారుద్రాభిషేకం కార్యక్రమానికి పోలీసు బందోబస్తు మైకు పర్మిషన్ సౌండ్ పర్మిషన్ ఇవ్వాలని అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈ రుద్రాభిషేకం కార్యక్రమానికి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గజ్జి ప్రభాకర్ ఎడ్ల విజయ్ కన్నెగుండ్ల అశోక్ గుండా శ్రీనివాస్ కీతా సుధాకర్ పాల్గొన్నారు.

వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఎంఎస్ఎంఈ -2024 పాలసీలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, 2016 ఆర్పీడీ చట్టానికి భిన్నంగా పాలసీ ఏర్పాటు చేయడం సరికాదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుర్వంగ ప్రకాష్, వనం ఉపేందర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ పరిపాలనాధికారికి జగన్మోహన్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేసి, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు-2024పేరుతో పాలసీని ప్రకటించిందన్నారు. రూ.4000 కోట్లు నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందని తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. ఎస్సీలకు 14.94 శాతం, ఎస్టీలకు 8.75 శాతం,ఓబీసీలకు 27.69 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని పాలసీలో ప్రకటించారన్నారు. వికలాంగులకు ఇవ్వాల్సిన 5 శాతం రిజర్వేషన్స్ పాలసీలో ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమములో జిల్లా కోశాధికారి కొత్త లలిత, మండల నాయకులు శ్రీహరి పాల్గొన్నారు.

మేకల అభినవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- పీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్



క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప క్రీడాకారుడు మేకల అభినవ్ అని, ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని పీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మేకల అభినవ్ 23వ వర్ధంతి సందర్భంగా దొంగరి శ్రీను ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర హైస్కూల్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి అభినవ్ తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణాలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కోదాడ ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింప జేసిన అభినవ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అనంతరం బాలుర హైస్కూల్లో పదవ తరగతిలో టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఎంఈఓ సలీం షరీఫ్,వంగవీటి రామారావు, బొలిశెట్టి కృష్ణయ్య, ముత్తినేని. సైదేశరరావు, పైడిమర్రి సత్తిబాబు, షేక్ నయీమ్, ఈదుల కృష్ణయ్య, చందర్ రావు, దొంగరి శ్రీనివాస్, బాదే రాము,అంకతి అప్పయ్య, గంధం పాండు, కొమరగిరి రంగారావు, మదీనా మీరా, బొలిశెట్టి వెంకటేశ్వర్లు, బడుగుల సైదులు, సుందర్ బాబు, శమీ, సంజీవ్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి



ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే యాకూబ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలం పరిధిలోని వెలిదండ గ్రామంలో ములకలపల్లి కాశయ్య అధ్యక్షతన నిర్వహిహించిన సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, మేదరమెట్ల సీతారామయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం వెలిదండ సీపీఐ(ఎం) నూతన గ్రామ శాఖని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా యానాల బిక్షమయ్య, సహాయ కార్యదర్శిగా రాంబాబు పదిమంది కమిటీ సభ్యులని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్, మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య, యానాల సుశీల మాజీ ఎంపిటిసి, కమల కిరణ్, నోసిని గోపి, కే. రవి, ఏ ప్రసాద్, కమల రాంబాబు, కోటయ్య, గోపి, రాజేష్ పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మించొద్దంటూ రాస్తారోకో

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వద్దంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇంటి యజమానులు, చిరువ్యాపారులు, మంగళవారం గంటపాటు రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ తిరుమలగిరి ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న సందర్భంలో తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో వలిగొండ-తొర్రూర్ ఫై ఓవర్ బ్రిడ్జి నిర్మించడం వలన ఈ ప్రాంతంలో పూల బండి, బడ్డి కొట్టు వ్యాపారులు, చిన్న చిన్న వ్యాపారుల నుండి షాప్ లల్లో వ్యాపారం చేసుకునే వాళ్ళు నష్టపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని సతీష్ కుమార్, కందుకూరి సోమన్న, కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, వై దీన దయాల్, బత్తుల శ్రీనివాస్, సుంకరి జనార్దన్, కందుకూరి శ్రీను, యాదగిరి, వై.రవీందర్, రామచంద్ర గౌడ్, అయితే శ్రీను, రమేష్, ప్రకాష్, గుండా భాస్కర్, సామ ఆంజనేయులు, కందుకూరి రమేష్,గజ్జల శేఖర్, చిలకల లింగయ్య, కడెం మల్లయ్య,రేణుక, అఖిలపక్ష నాయకులు చిరు వ్యాపారులు ఇంటి యజమానులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన షేక్ మోసిన్‌పాషా రోడ్డు ప్రమాదంలో గాయపడి తొమ్మిది నెలలు కోమాలో ఉండి మృతి చెందారు అడ్డగూడూరు మండల మాజీ జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, మాజీ సర్పంచ్ ఖమ్మంపాటి పరమేశ్, శ్రీరాముల కనకయ్య, సోమన్న,శ్రీరాముల నారాయణ, భగవంత్, చౌగోని సోమన్న పాల్గొన్నారు.


ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-సూర్యాపేట

ఉచిత కంటివైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏబీసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. తన తల్లి రాంరెడ్డి వరూధినీ దేవి జ్ఞాపకార్థం లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పొలగాని బాలుగౌడ్, గండూరి రమేష్, లయన్స్ క్లబ్ కోశాధికారి చిలుముల శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పొట్ట బత్తిని సత్యనా రాయణ, అఖి లభారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు రాపోలు దత్త గణేష్, జిల్లా పద్మశాలి ఉపాధ్యక్షులు శరభయ్య, వెంకటేశం, ధనుంజయ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన అధ్యక్షులుగా మూడుదుడ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా సామల గౌరయ్య, చిట్టిపోలు శివలింగం, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి యాదగిరి, సహాయ కార్యదర్శిగా గడ్డం ఉపేందర్, కోశాధికారిగా అలువాల నరేందర్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి నాయకులు రావిరాల మల్లయ్య, యలగందుల కృష్ణమూర్తి, చిలుకూరి లక్ష్మీనరసయ్య, పెండెం సదానందం, చిట్టిపోలు యాదగిరి, పెండెం రాములు తదితరులు పాల్గొన్నారు.

'బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంపు సాధ్యమే'

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే సమగ్ర కుల గణన చేసి బీసీ రిజర్వేషన్ 42 శాతంకు పెంచడం సాధ్యమేనని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కుల గణన సమగ్రవంతంగా చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచే వరకు బీఆర్ఎస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.రుణమాఫీ కూడా సక్రమంగా జరగటంలేదని,రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రైతులకు రెండు లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- షీ టీమ్స్ ఎస్ఐ నీలిమ

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థులు, యువత సైబర్ మోసగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్స్ ఎస్ఐ నీలిమ అన్నారు. సోమవారం స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళాబృందంతో విద్యార్థినిలకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ రాణి, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, భరోసా సెంటర్ మౌనిక, శృతి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణచారి, నాగర్జున పాల్గొన్నారు.

దుర్గా భవాని పూర్తి సంరక్షణను ప్రభుత్వమే చూడాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలు చాట్ల దుర్గాభవానికి రక్షణ కరువైన దృష్ట్యా ప్రభుత్వమే పూర్తి సంరక్షణ చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు వికలాంగుల హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడారు.దుర్గా భవాని మానసిక వికలాంగురాలైనందుకు ఇటీవల ఆమెపై జరిగిన లైంగికదాడిని గుర్తించలేకపోతుందన్నారు.ఆమె దినసరికూలీగా పని చేస్తుందన్నారు.ఆమెపై దాడి చేసిన యువకుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆమె సఖీ కేంద్రంలో రక్షణ పొందుతుందని, ఆమెను స్టేట్ హోంకు తరలించి పూర్తి స్థాయిలో సంరక్షణ చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మచ్చ ఉపేందర్, సింగారం రమేష్, కరుణాకర్, బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ ఉన్నారు.

ఇంగ్లీష్ భాషపై ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇంగ్లీష్‌ను సులభంగా బోధించడానికి సరళమైన పద్ధతిలో అర్థమయ్యే రీతిలో బోధించడానికి జాలి ఫోనిక్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హుజూర్నగర్ మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాలి ఫోనిక్స్ శిక్షణ కార్యక్రమాన్ని మఠంపల్లి ఎంఈఓ శ్రీను నాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశానుసారం నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల్లో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో బోధిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు రెండు రోజులు జాలి ఫోనిక్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బ్యాచ్‌లో 50 మంది ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయవాని, అంజలి పాల్గొన్నారు.

28న చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ

గురుకులాల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న గురుకుల జేఏసీ ,టీఎస్ యూటీఎఫ్ చేపట్టిన చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని తెలంగాణ మైనారిటీ గురుకుల రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం పలు గురుకులాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం గురుకులాల జేఏసీ ,టీఎస్ యుటిఎఫ్ ఉమ్మడిగా తలపెట్టిన చలో హైదరాబాద్ మహాధర్నా కు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం , దేవరకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు అంకూరి సతీష్ ,చిన్న ముత్యాలు , సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వృత్తి విద్యలో ప్రత్యేక అనుభవం

నవతెలంగాణ-పెద్దవూర

ఈ రోజుల్లో విద్య అనేది అభ్యాసకుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకునే అంశంగా అభివృద్ధి చెందింది. ఇకపై తరగతి గదుల్లో నాలుగు గోడల మధ్యకే పరిమితం కాకుండా దాటిపోయింది. తరగతి గది వెలుపల విద్య అనేది తరగతి గదితో పాటు సెట్టింగ్‌లో బోధన అభ్యాసాన్ని సూచిస్తుంది. ఇది అభ్యాసకులను బయటికి తీసుకురావడం, వారికి విద్యాపరంగా ప్రయోజనకరమైన, వినోదభరితమైన, వృత్తి పరమైన కార్యకలాపాలను అందించడంపై దృష్టి పెడుతుంది. అందులో భాగంగా క్షేత్రస్థాయి సందర్శనతో విద్యార్థుల్లో నైపుణ్యం, మెళకువలు నేర్చుకోవడంతో పాటు ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ జ్యోస్న పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం లోని కస్తూరీ భా గాంధీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు సుమారు 30 మంది విద్యార్థినులతో పాటు వృత్తి విద్యా రజిత పెద్దవూర మండలం కేంద్రం లోని విశ్వానాథ జిన్నింగ్ మిల్లు బాగోమల ను కేంద్రాన్ని సందర్శించారు. ఇందులో క్షేత్రస్థాయి సందర్శనలో బొగుమల ఎంటర్ ప్రైజెస్ ప్రయివేట్ లిమిటెడ్ టైలరింగ్, ఒకేషనల్ కోర్స్ పై విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక అవగాహన కల్పించారు.వృత్తి విద్య లో మెలకువలు నేర్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఈ వృత్తి విద్యా నిజ జీవితంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థినుల వెంట పిజిసిఆర్‌టిలు మంజుల,వరలక్ష్మి ఉన్నారు.

పాలకుల నిర్లక్ష్యంతోనే నిరుద్యోగ సమస్య

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పాల కులు అవలం బిస్తున్న నిర్లక్ష్య ధోరణి వల్లనే దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య సవా లుగా మా రిందని ఏఐఎఫ్‌డీవై జిల్లా అధ్యక్షుడు వస్కుల కిరణ్ అన్నారు. సోమవారం పట్టణంలో రాష్ట్ర స్థాయి యువజన విస్తృతస్థాయి సమావేశంలో కరపత్రాన్ని ఆయన విడుదలచేసి మాట్లాడారు. కులమత, మూఢ విశ్వాసాలు, మత్తు పదార్థాలు, విష సంస్కృతితో యువతను పాలకులు తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా ఈనెల 28న వరంగల్‌లోని ఓంకార్ భవన్‌లో నిర్వహించే ఏఐఎఫ్‌డీఐ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాశీ, మోహన్, భరత్, వంశీ, బన్నీ, నాని తదితరులు పాల్గొన్నారు.

వాహనాలపై కేసు నమోదు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రభుత్వ అనుమతులు లే కుండా మట్టిని తరలిస్తున్న ప లు వా హ నా లను సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై జగన్ తెలిపిన వివరాల ప్రకారం. మండలకేంద్రానికి సమీపంలో కంకణాలగూడెం గ్రామసమీపంలోని మదర్‌సాబ్ గుట్ట నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్నట్టు గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు అక్రమంగా మట్టిని తరలిస్తున్న జేసీబీ, మూడు టిప్పర్లు, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని తహసీల్దార్‌కు పోలీసులు అప్పగించారన్నారు. కేసు నమోదు చేశారన్నారు.

రేషనలైజేషన్ జీవో 25 నిబంధనలను మార్చాలి

నవతెలంగాణ-బీబీనగర్



రేషనజేషన్ జీవో. 25 ను నిబంధనలను మార్చి శాస్త్రీయమైన న ర్షు బా టు ప్రక్రియను నిలుపుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలో యూనియన్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు అలాగే 60 మంది విద్యార్థులు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని ప్రభుత్వం పేర్కొనడంపై తమ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాల విద్యాశాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్.సుధర్మరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బి.నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు వి.రమేశ్, యశోధర, సీహెచ్.ప్రకాశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com

శ్రీ సుందరయ్య సెంట్రింగ్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

క్లాక్‌టవర్: శ్రీసుందరయ్య బిల్డింగ్ కాంట్రాక్ట్ సెంట్రింగ్ తాపీ వర్కర్స్ కోపరేటివ్ లిమిటెడ్ సొసైటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా నోముల యాదయ్య, ఉపాధ్యక్షులుగా చిన్నబత్తిని జయప్రకాష్, కార్యదర్శిగా దేవరంపల్లి రామ్ రెడ్డి , వెంకట్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సుందరయ్య భవన్లో కోపరేటివ్ ఎన్నికల అధికారి కె జ్యోతి సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 13 నుండి 19 వరకు నామినేషన్లు ,20 న పరిశీలన 21న ఉపసంహరణ, అనంతరం 9 మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా జక్కలి సత్తయ్య, బత్తుల రవి, బొజ్జ సైదులు, పానుగంటి నాగరాజు, రాసమల్ల సైదులు, మన్నె శంకరయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సుందరయ్య సొసైటీ సీనియర్ నాయకులు బిరుదొజు రామాచారి, పాక మల్లయ్య, బచ్చలకూరి గురువయ్య, సభ్యులు చిత్రం అంతయ్య, బొమ్మ మల్లేష్ ముత్యాల చారి తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలో సోమవారం జాలి ఫోనిక్స్ ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించేటందుకు తుంగతుర్తి నియోజకవర్గ స్థాయిలోని ఉపాధ్యాయులందరికీ రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శాంతయ్య మాట్లాడారు. పిల్లల నైపుణ్యాన్ని పెంపొందించడానికి అత్యంత ప్రజాదారణ పొందిన మరియు సమర్థవంతమైన వ్యూహాలలో జాలి ఫోనిక్స్ ఒకటి అన్నారు. ఇది పిల్లల ఆంగ్ల అక్షరాస్యతను మెరుగుపరచడానికి సమర్థవంతమైన మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ శాంతయ్య, జాజిరెడ్డిగూడెం మండల విద్యాధికారి బాలు నాయక్, మండల నోడల్ అధికారి శ్రీనివాసు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. అశోక్ రెడ్డి, జి అశోక్, రిసోర్స్ పర్సన్ పాల్ సరన్ పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు మన జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ హనుమంతు కే.జెండగే సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి మీటింగ్‌హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ లోకల్‌బాడీస్ గంగాధర్‌తో కలిసి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ తమ పరిధిలో ఇప్పటివరకు ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల ప్రజల నుండి (99) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.అందులో రెవిన్యూ శాఖ 64, జిల్లా విద్యాశాఖ 6, జిల్లా శిశు సంక్షేమ శాఖ 5, జిల్లా పంచాయతీ అధికారి 7, మున్సిపాలిటీ భువనగిరి 4, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, పోలీస్ శాఖ 2, ఎంప్లాయిమెంట్, అగ్రికల్చర్, పంచాయతీరాజ్, లీడ్ బ్యాంకు, ఏడి లాండ్ అండ్ సర్వే, గృహ నిర్మాణ, సివిల్ సప్లై, ట్రాన్స్‌కో నుండి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టర్ పరిపాలన అధికారి జగన్‌మోహన్ ప్రసాద్ ,సూపరింటెండెంట్ రవికుమార్,జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో సంక్షేమ పాలన: ఎమ్మెల్యే మందుల

- లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 40 మంది లబ్దిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఇప్పటికే కొన్ని హామీలను నెరవేర్చామని అన్నారు. కేతిరెడ్డి కాల్వ మరమ్మత్తులకు సుమారు రూ.13 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, సిడిపిఓ శ్రీజ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా అధ్యక్షులు రేతినేని శ్రీనివాసరావు, పెండెం రామ్మూర్తి,పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, రుద్ర రామచంద్రు,పెద్దబోయిన అజయ్, కలకోట్ల మల్లేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి: మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో 36 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ తనతో పాటు ఎలక్షన్లో ఇచ్చిన హామీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జె శ్రీనివాసులు ఎంపీడీవో పవన్ కుమార్ ఆర్ ఐ వెంకట్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు అని రెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మోరపాక సత్యం, కుంట్ల సురేందర్ రెడ్డి మధుకర్ శిగ నజీర్ గౌడ్ పాల్గొన్నారు

వారాంతపు సంతల్లో సమస్యల తిష్ట

- రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు పండ్ల విక్రయాలు
- మూత్రశాలలు,మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు లేక ఇబ్బందులు
- పట్టించుకోని పాలకులు,పోలీసులు

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో వారం అంగడి వాహనదారులకు తలనొప్పి తెచ్చిపెడుతోంది.నాలుగు రోడ్లను కలుపుకునే ప్రధాన చౌరస్తాలో సంత ఏర్పాటు చేయడంతో రోడ్లకు ఇరువైపులా ఉన్న దుకాణాల వద్ద జనంగుంపులు గుంపులుగా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి.ముఖ్యంగా భువనగిరి, యాదగిరిగుట్ట,హైదరాబాద్, మూడు చింతలపల్లికి వెళ్లే నాలుగు రోడ్లను కలుపుకుని ప్రధానచౌరస్తాగా ఏర్పడి నిత్యం రద్దీగానే ఉంటుంది.భారీ వాహనాలు నిత్యం ప్రయనిస్తూనే ఉంటాయి.ఇవే కాకుండా ఇటుకబట్టీలు,క్రషర్‌మిల్లుల నుండి వచ్చే టిప్పర్లు కూడా అధిక స్పీడ్‌తో వచ్చి వెళ్తుంటాయి. .ప్రతి సోమవారం రోడ్డుకిరువైపులా అంగడిని నిర్వహిస్తుండడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదని తల బాదుకుంటున్నారు.సోమవారం వచ్చింది అంటే చాలు ఇక వాహనదారులకు చుక్కలే.రోడ్లపై గుంపులుగుంపులుగా జనాలు చేరి కొనుగోళ్లు చేస్తుండటంతో మార్కెట్ అంతా సందడిగా మారి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి.వచ్చి పోయే వాహనాలకు అడ్డుగా వస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. వాహనదారులకు దారి వదిలి సంతను ఏర్పాటు చేసుకోవాలని లేదా మార్కెట్ ను మరో చోటుకు మార్చాలని వాహనదారులు కోరుతున్నారు.

పెరుగుతున్న చోరీలు

వార సంతల్లో చోరీలు పెరుగుతున్నాయి.మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో కొనసాగుతున్న వారసంతాలో జనం అధికంగా ఉండడంతో దొంగలు చేతులకు పని చెబుతున్నారు.కూరగాయలు, పలు వస్తువులు కొనుగోలు చేసే పనిలో నిమగ్నమైన ప్రజలు సెల్ ఫోన్లు, డబ్బులను దొంగలిస్తున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు వార సంతలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సంతలను మరోచోటకు మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదాయం ఉన్నా..

చీకటిమామిడి సంతలో వ్యాపారం నిర్వహించినందుకు గాను పన్నులు వసూలు చేస్తారు. దీంతో గ్రామపంచాయతీకి ఆదాయం సమకూరుతింది.కానీ పంచాయతీ అధికారులు సంతలో ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదు.ఇక్కడ కూరగాయలు, పండ్లు, చేపలు ఇతర వస్తువులు అమ్ముకునేందుకు స్థలం లేని కారణంగా రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు కూర్చుని అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది.అక్కడక్కడ ఆదాయం వస్తున్న వారాంతపు సంతలోను అభివృద్ధి చేస్తున్న ఇక్కడ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి.ఆయా సంతలు ఆ సౌకర్యాల మధ్య కొనసాగుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.ఇప్పటికైనా స్పందించి వారాసంతపు సంతల్లో కలిసివస్తులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం
కూరగాయలవ్యాపారి,వడిత్య సాలమ్మ బోయిన్‌పల్లి



బొమ్మలరామారం,చీకటిమామిడి సంతలకు వెళ్లి కూరగాయలు అమ్మకం చేస్తుంటాను, ఏలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.. ఎక్కడినుండో ఇక్కడికి వచ్చి కూరగాయలు అమ్ముతాము, కనీసం మహిళలకు మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నాం.సంతలో కనీస వసతులు కల్పించాలని కోరుతున్నాం.

రోడ్డుపై ఇబ్బందిపడుతున్నాం
వ్యాపారి..ధీరావత్ హర్యానాయక్ రామునితండా



రోడ్డుపై వ్యాపారాలు చేస్తుండడంతో వానకు,ఎండకు, దుమ్ము ధూళికి ఇబ్బందులు పడుతున్నాం.ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి.తమ దుకాణాల ముందు వ్యాపారాలు చేయొద్దని దుకాణదారులు అంటున్నారు.వారసంతలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం ఎక్కడైనా దూరంగా మార్చాలని కోరుతున్నాం..



ప్రభుత్వాలు మారినా.. పేద విద్యార్థుల బతుకులు మారలే..

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్
- విద్యారంగ సమస్యలపై రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వాలు మారిన పేద విద్యార్థుల బతుకులు మారడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారం నరేష్ అన్నారు. సోమవారం ఆ సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పట్టణకేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు . ఈ సందర్భంగా ఆకారపు నరేష్ , ప్రజాతంత్ర బాధ్యులు నల్ల వెంకటయ్య దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాలలు వేసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో 540 గురుకులాల లో సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుకునే విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉంటే పై చదువులు ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మేస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు . ఆ సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యల పరిష్కారానికి చేసే దీక్ష ఇంతటితో ఆగదని, ఈనెల 27న చలో హైదరాబాద్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ,పొట్ల రాకేష్,జిల్లెల్ల ఇద్ది రాములు, నెర్లపల్లి జైచరణ్, గోలి శివ, ఉంగరాలు శివయ్య, నేలపల్లి భాను,కావ్య,నందిని,మంజుల,మహేశ్వరి,రామావత్ చరణ్ తేజ్, మనోహర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారుల కార్పొరేషన్, ఫెడరేషన్లకు చైర్మెన్లను నియమించాలి

- చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ గంజి మురళీధర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తిదారుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని నల్గొండ జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ గంజి మురళీధర్ అన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్లో నిర్వహించినచేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ చేతి వృత్తుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి వాటికి నిధులు కేటాయించి ఇప్పుడున్న ఫెడరేషన్లు కార్పొరేషన్లకు చైర్మెన్ నియమించి వృత్తి రక్షణ సంక్షేమం కోసం కావలసిన బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ లక్షలాదిమంది చేతివృత్తులపై ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారరు.న్న చిన్న వృత్తులు చేతివృత్తులనే నమ్ముకొని జీవిస్తున్నటువంటి అనేక వృత్తుల సంక్షేమం అభివృద్ధిలోకి రావాలంటే తక్షణమే ఆ వృత్తుల వారీగా సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి నిధులు కేటాయించి ఖర్చు చేసి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో చేత వృత్తి సంఘాల సమన్వయ కమిటీజిల్లా నాయకులు శంకరయ్య చెరుకు పెద్దలు, సాగర్ల మల్లేష్, మారయ్య, కృష్ణమాచారి, యాదగిరి ,సైదాచారితది తరులు పాల్గొన్నారు.

షరత్తుల్లేకుండా రుణమాఫీ చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-మర్రిగూడ



షరత్తులు లేకుండా రైతులకు రుణమాఫీ వర్తింపజే యాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో ఎరుకల నిరంజన్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడారు.ఎన్నికల సమయములో రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు విడతలుగా రుణమాఫీ చేసినప్పటికీ నేటికీ అనేకమంది రైతులకు రుణమాఫీ కాలేదని తద్వారా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా రైతు భరోసా పథకం కింద రైతులకు ఇప్పటివరకు రైతు పెట్టుబడి సహాయము అందలేదని వెంటనే నిధులను విడుదల చేయాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని వెంటనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించి పాలనను గాడిలో పెట్టాలన్నారు.మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులు వారి బాధ్యతలను నెరవేర్చుతూ పార్టీ బలోపేతానికి నిర్మాణాత్మకమైన కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య, బుర్ర శేఖర్, అయితగోని వెంకటయ్య, కొండ్రెడ్డి గిరి, ఎరుకల యాదయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

- సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-రాజాపేట



రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి సోమవారం తెలంగాణ అమరవీరుల అమరజ్యోతి దగ్గర నివాళులర్పించారు. అనంతరం నిరసన చేపట్టారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడులిసుర్వి యాదగిరిగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకొండ ప్రణీత్ చందర్, తెలంగాణ సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్‌రెడ్డిలు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతున్నప్పటికీ సర్పంచుల పదవీకాలం అయిపోయి ఎనిమిది నెలలు అవుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈనెల 30వ తారీకు సర్పంచుల పెండింగ్ బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. లేనియెడల నిరసనలు, ధర్నాలు, కార్యాలయాల ముట్టడి ఇతరత్రా కార్యక్రమాలు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం కార్యదర్శి రాంపాక నాగయ్య. సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు కేసబోయిన మల్లయ్య.. మేడబోయిన గణేష్. నవీన్‌గౌడ్ సముద్రాల రమేష్ ఎర్ర గోగుల యశ్వంత్. బీరప్ప. పచ్చబోయిన రామకృష్ణ,సర్పంచుల సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు చిన్నం లావణ్య. రెక్కల ఇంద్ర సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

- పట్టించుకోని అధికారులు
- మరమ్మతు చేశారు.. పూడ్చడం మరిచారు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని పుట్టపాక గ్రామంలో కృష్ణ వాటర్ సరఫరాకు పైప్‌లైన్‌కు ఏర్పడ్డ అంతరాయాన్ని సరి చేసేందుకు వారంరోజుల కిందట గుంత తవ్వారు.పూడ్చడం మర్చిపోవడంతో ప్రమాదకరంగా ఉంది.చౌటుప్పల్, నల్లగొండ వెళ్లే రోడ్డుకు పక్కనే ఈ గుంత ప్రమాదకరంగా దర్శనమిస్తుండడంతో పలువురు ఆందోళన చెందుతున్నారు.వెంటనే సంబంధిత అధికారులు జయం చేసుకొని ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చాలని కోరుతున్నారు.



పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలం కుడ కుడ గ్రామ శివారు సర్వేనెంబర్ 126 ప్రభుత్వ భూమిలో, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెంబర్ 243, 244లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. సోమవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. గత ఆరు సంవత్సరాల నుండి నేరేడుచర్లలో 153 సూర్యాపేటలో 83 మంది పేదలు గుడిసెలేసుకొని జీవిస్తుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దాడులు చేయించి కేసులు పెట్టించారు అన్నారు. ఈ మధ్యకాలంలో ఎమ్మార్వో లు గుడిసెలు తీస్తామని హెచ్చరికలు జారీ చేస్తే గుడిసెల్ని తీయకుండా ఉండి శాశ్వత పట్టాలి ఇవ్వాలి అని కలెక్టరేట్ ముందు ధర్నా చేసి కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నర్సయ్య, పేర్ల నాగయ్యపిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్,పిడమర్తి లింగయ్య, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు లక్ష్మి, పావని, మరియమ్మ, సత్యక్క, రేష్మ అంజన్న మోహన్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం పట్ల అవగాహన కలిగి ఉండాలి



- డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి

మర్రిగూడ: విద్యార్థులు పౌష్టికాహారం పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ కేస రవి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పోషణ మాసంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆదర్శ పాఠశాలలోని కిశోర బాలికలకు రక్తహీనతపై వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .నేటి బాలికలే రేపటి తల్లులని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు ఐరన్ ట్యాబ్లెట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీవో మున్నయ్య, డాక్టర్ దీపక్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు యశోద,శ్రీలత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ స్వరూప రాణి, వైద్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.